www.sakshieducation.com

# పదో తరగతి ఫిజికల్ సైన్స్ మోడల్ పేపర్

**జనరల్ సైన్స్ - పేపర్ - 1 (తెలుగు మీడియం)**

**సమయం: 2 గం. 45 ని.** **గరిష్ఠ మార్కులు: 40**

## పార్ట్-ఎ

**సూచనలు:**

**i)** *పార్ట్-ఎ లో మూడు సెక్షన్లు I, II, III ఉంటాయి.*
**ii)** *అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*
**iii)** *సెక్షన్-IIIలో ప్రతీ ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.*

### సెక్షన్ – I

$7 \times 1 = 7$ మా

**i)** *అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*
**ii)** *ప్రతి ప్రశ్నకు 1 – 2 వాక్యాల్లో సమాధానం రాయండి.*

**1.** ఉష్ణమోచక చర్యకు ఒక ఉదాహరణ రాయండి.
**2.** హైడ్రోక్లోరికామ్లం, గ్లూకోజ్, సల్ఫ్యూరికామ్లం, ఆల్కహాల్ ద్రావణాల ద్వారా విద్యుత్ ప్రవాహాన్ని పంపినప్పుడు వేటి ద్వారా విద్యుత్ ప్రవహించదో ఊహించి రాయండి.
**3.** ఎలక్ట్రాన్ వేగాన్ని, స్థానాన్ని కచ్చితంగా కనుగొనగలమా? ఎందుకు?
**4.** మన శరీరం 240V తీగను తాకితే ఏమవుతుందో ఊహించి రాయండి. (శరీర నిరోధం 1,00,000Ω గా భావించండి)
**5.** లోహ క్షయానికి కొన్ని ఉదాహరణలు రాయండి.
**6.** సంకరీకరణం ద్వారా ఏర్పడిన బెరీలియం క్లోరైడ్ అణువు పటం గీయండి.
**7.** బొగ్గు, పెట్రోలియం లాంటివి గాలిలో మండినప్పుడు వాతావరణ కాలుష్యానికి ఎలా కారణమవుతాయి?

### సెక్షన్ – II

$6 \times 2 = 12$ మా

**i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
**ii)** ప్రతి ప్రశ్నకు 4 – 5 వాక్యాల్లో సమాధానం రాయండి.

**8.** కారు హెడ్‌లైట్లలో పరావర్తకాలను (రిఫ్లెక్టర్స్) పరావలయ ఆకారంలో కాకుండా సమతలంగా తయారు చేస్తే ఏమవుతుంది?
**9.** కటక నాభ్యంతరానికి, పరిసర యానకానికి మధ్య ఉన్న సంబంధాన్ని తెలుసుకోవడానికి చేసే ప్రయోగానికి కావలసిన పరికరాలు, పదార్థాలు, జాబితా రాసి, పరిశీలనలు రాయండి.
**10.** దృష్టి దోషాన్ని సవరించడానికి ఉపయోగించే ఒక కటక నాభ్యంతరం +80cm అయితే, ఆ దృష్టి దోషాన్ని, ఉపయోగించిన కటక రకాన్ని తెలిపి, ఆ కటక సామర్థ్యాన్ని పేర్కొనండి.
**11.** కింది పట్టికను పరిశీలించండి.

| పీరియడ్ \ గ్రూప్ | 1 | 2 | 3 to 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 | | A | | | | | D | | E |
| 3 | | | | | | C | | | F |
| 4 | | | B | | | | | | |

ఎ) సంయోజకత 3 కలిగిన అలోహమేది?
బి) d-బ్లాక్‌కు చెందిన మూలకమేది?

**12.** కాల్షియం సల్ఫేట్ హెమీ హైడ్రేట్‌ను వాడుక భాషలో ఏమంటారు? దీని ఉపయోగాలు రాయండి.
**13.** దండయస్కాంతం వల్ల ఏర్పడే బల రేఖలు, సోలినాయిడ్ వల్ల ఏర్పడే బల రేఖల బొమ్మలు గీసి, పోల్చండి.

### సెక్షన్ – III

$4 \times 4 = 16$ మా

**i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
**ii)** *ప్రతి ప్రశ్నకు 8-10 వాక్యాల్లో సమాధానం రాయండి.*
**ii)** *ప్రతి ప్రశ్నలో ఇచ్చిన రెండు ప్రత్యామ్నాయల్లో ఒక దాన్ని ఎంచుకోండి.*

**14.** ఎ) కటకం ముందు వస్తు స్థానం మారితే ప్రతిబింబ స్థానం కూడా మారుతుంది. కానీ కంటి కటకం ముందు వస్తు స్థానం మారినా ప్రతిబింబ స్థానం మారదు. కారణాన్ని వివరించండి.

(లేదా)

బి) వస్త్రంపై ఉన్న మురికిని సబ్బు కణం ఏ విధంగా శుభ్రపరుస్తుందో వివరించండి.

**15.** ఎ) సమయోజనీయ బంధం అంటే ఏమిటి? ఈ విధానంలో అమ్మోనియా అణువు ఏర్పడే విధానాన్ని పటం ద్వారా వివరించండి.

(లేదా)

బి) లోహాన్ని శుద్ధి చేయడంలోని వివిధ పద్ధతులను ఉదాహరణలతో వివరించండి.

**16.** ఎ) 'ఆమ్లాలు వాటి జల ద్రావణంలో మాత్రమే అయాన్లను ఏర్పరుస్తాయి' అని చూపే ప్రయోగ విధానాన్ని వివరించండి.

(లేదా)

బి) విద్యుత్ ప్రవహించే ఒక తీగను అయస్కాంత క్షేత్రంలో ఉంచినప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకుని, ప్రయోగ విధానాన్ని వివరించి, నీ పరిశీలనలు రాయండి.

**17.** కింది పట్టికను పరిశీలించండి.

| మూలకం | చిట్టచివరి ఎలక్ట్రాన్ క్వాంటం సంఖ్యల విలువలు |
|---|---|
| A | $n = 4, l = 0, m_l = -1, m_s = +½$ |
| B | $n = 3, l = 1, m_l = +1, m_s = +½$ |
| C | $n = 3, l = 1, m_l = +1, m_s = -½$ |
| D | $n = 3, l = 1, m_l = -1, m_s = +½$ |

ఎ) పై మూలకాల్లో జడవాయువు ఏది?
బి) అయానిక బంధం ఏర్పర్చగల మూలకాలేవి?
సి) పై వాటిలో లోహ మూలకమేది?
డి) డంబెల్ ఆకృతిలో చిట్టచివరి ఆర్బిటాల్‌ను కలిగి ఉన్న మూలకాలేవి?

(లేదా)

| బల్బు | A | B | C |
|---|---|---|---|
| రేటింగ్ | 60W 120V | 100W 240V | 25W 250V |

ఎ) పై బల్బుల్లో అతి ఎక్కువ కరెంట్‌ను వినియోగించే బల్బు ఏది?
బి) పై బల్బుల్లో అతి ఎక్కువ నిరోధం ఉన్న బల్బు ఏది?
సి) విద్యుత్ వినియోగపు బిల్లు తక్కువగా ఉండాలంటే పై వాటిలో ఏ బల్బును ఉపయోగిస్తే బాగుంటుంది?
డి) 'A' బల్బును రోజుకు 10 గంటలపాటు ఉపయోగిస్తే, 30 రోజులు ఉన్న నెలలో ఎన్ని యూనిట్ల వినియోగం జరుగుతుంది?

www.sakshieducation.com

## పార్ట్-బి

**10× ½ = 5 మా**

**i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
**ii)** దిద్దినా, చెరిపేసి రాసినా సమాధానానికి మార్కులు వేయరు.
**ii)** ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు ప్రత్యామ్నాయల్లో సరైన జవాబును ఎంచుకోండి. ఆంగ్ల పెద్ద అక్షరాలు మాత్రమే ఉపయోగించండి.

**1. షేవింగ్ మిర్రర్‌గా ఉపయోగించేది ఏది?** ( )
A) కుంభాకార దర్పణం B) పుటాకార దర్పణం C) కుంభాకార కటకం D) పుటాకార కటకం

**2. $Na_2SO_4$ జల ద్రావణానికి $BaCl_2$ జల ద్రావణాన్ని కలిపినప్పుడు చర్య జరిగినట్లు గుర్తించే మార్పు?** ( )
A) ఉష్ణం వెలువడటం B) వాయువు వెలువడటం C) ఉష్ణం గ్రహించడం D) అవక్షేపం ఏర్పడటం

**3. కింది వాటిలో కాంతిని వికేంద్రీకరించే దృశ్య పరికరం ఏది?** ( )
A) కుంభాకార కటకం B) పుటాకార దర్పణం C) పుటాకార కటకం D) సమతల దర్పణం

**4. కింది వాటిలో 3వ పీరియడ్, 16(IV A ) గ్రూప్‌నకు చెందిన మూలక వేలన్సీ విన్యాసం ఏది?** ( )
A) $3s^23p^5$ B) $3s^23p^6$ C) $3s^23p^4$ D) $3s^2$

**5. ఒక 3V బ్యాటరీకి కలిపిన బల్బు నిరోధం 30Ω అయితే, ఆ బల్బు ద్వారా ప్రవహించే విద్యుత్ ఎంత?** ( )
A) 0.1A B) 10A C) 1 A D) 90A

**6. 2, 3 – డై మిథైల్ – సైక్లో–హెక్స్–ఎన్–1–ఓల్‌ను సూచించే నిర్మాణం?** ( )

A) $CH_3+CH_2-CH_2-CH_2-CH_2-CH_2-OH$ (with $CH_3$ and $CH_3$ branches on the 2nd and 3rd carbons)

B) 


C) 


D) 


**7. కింది పటంలో వస్తువు 'O' అయితే, ప్రతిబింబ లక్షణం?** ( )




A) తల కిందులు – మిథ్యా ప్రతిబింబం
B) మిథ్యా ప్రతిబింబం – వస్తువు కంటే చిన్నది
C) మిథ్యా ప్రతిబింబం– నిటారైంది – వస్తువు కంటే చిన్నది
D) వస్తువు కంటే పెద్దది – నిటారైంది – మిథ్యా ప్రతిబింబం

**8. కింది పటంలో తీగ చుట్టను తిప్పినప్పుడు జరిగే ప్రక్రియ ఏది?** ( )



A) విద్యుచ్ఛక్తి యాంత్రిక శక్తిగా మారుతుంది B) రసాయన శక్తి విద్యుత్ శక్తిగా మారుతుంది
C) యాంత్రిక శక్తి విద్యుత్ శక్తిగా మారుతుంది D) విద్యుత్ శక్తి ఉష్ణశక్తిగా మారుతుంది

**9. బక్ మినిస్టర్ ఫుల్లరిన్ ఉపయోగం ఏమిటి?** ( )
A) అణు తీగలుగా.. B) కేన్సర్ కణాలను అంతమొందించే ఔషధాల తయారీ
C) పెన్సిల్‌లో D) గాజు కోయడంలో

**10. పుస్తకంలో చిన్న అక్షరాలను పెద్దగా చూడాలంటే ఉపయోగించే భూతద్దం, పుస్తకానికి మధ్య దూరం?** ( )
A) భూతద్దం వక్రతా కేంద్రానికి సమానం B) భూతద్దం నాభ్యంతరానికి సమానం
C) భూతద్దం వక్రతా కేంద్రం కంటే ఎక్కువ D) భూతద్దం నాభ్యంతరం కంటే తక్కువ

## పార్ట్-బి

1) B 2) D 3) C 4) C 5) A 6) C 7) D 8) C 9) B 10) D

www.sakshieducation.com